



EVENING EDITION
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
4 PM
www.suryaa.com
మంగళవారం
10-06-2025
పేజీలు: 02



## త్వరలో టీ20, టెస్టుల్లోకి కెప్టెన్‌గా తీసుకునే


# ఆలోచనలో బీసీసీఐ



ఐపీఎల్ 2025 తర్వాత శ్రేయాస్ అయ్యర్ కెరీర్ ఊపందుకుంది. పంజాబ్ కింగ్స్‌ను ఫైనల్స్‌కు చేర్చడంలో కీలక పాత్ర పోషించాడు. అటు కెప్టెన్సీ, ఇటు బ్యాటింగ్‌లో రాణించి 604 పరుగులు చేశాడు. ముఖ్యంగా క్వాలిఫైయర్ 2లో ముంబైపై చేసిన 87 పరుగులు హైలైట్‌గా నిలిచాయి. అతని ప్రతిభను గుర్తించిన బీసీసీఐ.. త్వరలోనే టీ20, టెస్టుల్లోకి తీసుకునే ఆలోచనలో ఉంది. వైట్ బాల్ క్రికెట్‌లో కెప్టెన్సీ రేసులో కూడా అయ్యర్ చేరడం విశేషం. ఐపీఎల్ 2025 తర్వాత శ్రేయాస్ అయ్యర్ రేంజ్ ఒక్కసారిగా పెరిగిపోయింది. పంజాబ్ కింగ్స్‌ను ఫైనల్స్‌కు తీసుకెళ్లిన సర్పంచ్ సాబ్‌కు యావత్ క్రికెట్ ప్రపంచం సలాం కొట్టింది. అటు కెప్టెన్సీ.. ఇటు బ్యాటింగ్‌లో అద్భుతంగా రాణించిన శ్రేయాస్ అయ్యర్ ఐపీఎల్ 2025లో 604 పరుగులు చేశాడు. అందులో ఆరు హాఫ్ సెంచరీలతో పాటు క్వాలిఫైయర్ 2లో ముంబైపై చేసిన 87 పరుగులే హైలెట్. ఒంటిచేత్తో పంజాబ్ విజయాల్లో కీలకంగా మారిన శ్రేయాస్ అయ్యర్ వైపు ఇప్పుడు బీసీసీఐ చూస్తోంది.నేషనల్ మీడియా ఇండియన్ ఎక్స్‌ప్రెస్ కథనం మేరకు.. బీసీసీఐలోని ఓ కీలక వ్యక్తి ఇచ్చిన లీడ్ ఆధారంగా.. ఆటగాడి నుంచి ఒక మంచి కెప్టెన్‌గా శ్రేయాస్ అయ్యర్ ఎదిగిన తీరును బీసీసీఐ చూస్తోందంటా. ప్రస్తుతానికి కేవలం వన్డేలే ఆడుతున్న అయ్యర్‌ను.. అతి కొద్ది కాలంలోనే టీ20, టెస్టుల్లో కూడా తీసుకునే ఆలోచనలో బీసీసీఐ పడిందని బీసీసీఐ సోర్స్ వెల్లడించారు.ప్రస్తుతానికి టీమిండియా మూడు ఫార్మాట్లకు ముగ్గురు కెప్టెన్లు ఉన్నారు. వన్డేలకు హిట్‌మ్యాన్ రోహిత్ శర్మ సారథ్యం వహిస్తుండగా, టీ20లకు స్కై సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్సీ చేస్తున్నాడు. రోహిత్ రిటైర్మెంట్‌తో యువకుడైన శుభమన్ గిల్‌కు టెస్టు క్రికెట్ పగ్గాలను బీసీసీఐ అందజేసింది. మరి వైట్ బాల్ క్రికెట్‌లో కెప్టెన్సీ రేసులో ఇప్పుడు శ్రేయాస్ అయ్యర్ కూడా చేరడం విశేషం.



వచ్చే ఏడాది జరిగే టీ20 వరల్డ్ కప్ 2026 కోసం బీసీసీఐ ఇప్పటికే కీలక అడుగులు వేస్తోంది. టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ కూడా యువకులతో కూడిన జట్టునే టీ20కు సిద్ధం చేస్తున్నాడు. బుమ్రా, సిరాజ్, షమీలను సైతం పక్కనబెట్టేసి యువ పేసర్లకు అవకాశం కల్పిస్తున్నారు. బ్యాటింగ్ విషయంలో అభిషేక్ శర్మ, నితీష్ కుమార్ రెడ్డి, తిలక్ వర్మను ఇప్పటికే సన్నద్ధం చేస్తున్నారు.ఐపీఎల్ 2024లో కోల్‌కతా నైట్ రైడర్స్‌ను విజేతగా నిలిపిన శ్రేయాస్ అయ్యర్.. ఈ ఏడాది పంజాబ్ కింగ్స్‌ను రన్నరప్‌గా నిలిపాడు. ఐదేళ్ల వ్యవధిలో మూడు వేర్వేరు జట్లకు కెప్టెన్‌గా వ్యవహరించిన అయ్యర్ మూడింటినీ ఫైనల్స్‌కు తీసుకెళ్లి రికార్డు సృష్టించాడు. ఐపీఎల్ 2020లో ఢిల్లీ క్యాపిటల్స్‌ను తొలిసారిగా ఫైనల్ బరిలో నిలబెట్టాడు. కెప్టెన్సీతో పాటు బ్యాటింగ్‌లోనూ అదరగొడుతున్న అయ్యర్ త్వరలోనే వన్డే / టీ20 కెప్టెన్‌గా చూసే అవకాశం భారత క్రికెట్ జట్టు అభిమానులకు కలుగుతుంది.





# ఐపీఎల్ 2026లో ఆర్సీబీ బ్యాన్?

ఆర్సీబీ మేనేజ్‌మెంట్‌లో ఇప్పుడు కొత్త టెన్షన్ మొదలైంది. ఐపీఎల్ 2026లో ఆ టీమ్ పరిస్థితి ఏంటి అనేది అయోమయ పరిస్థితిలో ఉంది. ఐపీఎల్ 2025 ట్రోఫీ గెలిచిన తర్వాత ఆర్సీబీ విక్టరీ పరేడ్‌లో 11 మంది అభిమానులు మృత్యువాత పడ్డారు. ఈ ఘటనపై కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం కూడా సీరియస్ అయ్యి.. ఆర్సీబీని ఏకంగా ఎఫ్ఐఆర్‌లో చేర్చడమే కాకుండా మార్కెటింగ్ హెడ్‌ను కూడా అరెస్టు చేసింది. దాంతో ఆర్సీబీ ఎటూ తప్పించుకోలేని స్థితిలో ఉంది. ఇన్ని సంఘటన తర్వాత ఆర్సీబీపై బీసీసీఐ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందోనని అందరిలోనూ టెన్షన్ మొదలైంది. బీసీసీఐ సెక్రటరీ దేవజిత్ సైకియా ఈ ఘటనపై ఇది వరకే స్పందించారు. విక్టరీ పరేడ్ అనేది ఆర్సీబీ ప్రైవేట్ కార్యక్రమం అయినప్పటికీ.. ఈ దేశంలో క్రికెట్ అనేది బీసీసీఐ అధీనంలో ఉందని చెప్పారు. ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు బీసీసీఐ చూస్తూ ఊరుకుండలేదని తేల్చి చెప్పారు. విచారణ పూర్తి అయిన తర్వాత ఏదో ఒక నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు. టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ కూడా ఆర్సీబీ తోపులాట ఘటనపై స్పందించాడు. ఇలాంటివి జరగడం దురదృష్టకరమన్న ఆయన.. రోడ్ షోలు, విజయోత్సవ ర్యాలీలు నిర్వహించకపోవడమే మంచిదన్నాడు. అటు బీసీసీఐ, ఇటు గౌతమ్ గంభీర్ చెప్పిన దాని ప్రకారం వచ్చే ఏడాది నుంచి ఐపీఎల్‌లో కఠినతరమైన రూల్స్ ఉంటాయని మనం అర్థం చేసుకోవచ్చు. ప్రస్తుతం ఈ కేసు విచారణ దశలో ఉంది. ఇప్పటికే తోపులాట ఘటనకు సంబంధించి పోలీసులు అరెస్టులు కూడా ప్రారంభించారు. ఆర్సీబీ మార్కెటింగ్ హెడ్‌తో పాటు ఈవెంట్ ఆర్గనైజర్లను కూడా అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ఒకవేళ విచారణలో ఆర్సీబీదే కీలక పాత్ర అని తేలితే పోలీసులతో పాటు బీసీసీఐ కూడా కీలక నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.విచారణలో ఈ ఘటనకు ముఖ్య కారణం ఆర్సీబీ మేనేజ్‌మెంట్ అనే తేలితే బీసీసీఐ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందోనని అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఐపీఎల్‌లోని అన్ని ఫ్రాంచైజీలు కూడా వ్యాపార నేపథ్యంలోనే ఆటను చూస్తాయి.. కాకపోతే మ్యాచ్‌ల సమయంలో ఫ్యాన్స్ సేఫ్టీ ఇవన్నీ పట్టించుకోవాల్సిన అవసరం కూడా ఫ్రాంచైజీలకు ఉంటుంది. ఒకవేళ విచారణలో ఆర్సీబీదే తప్పు అని తేలితే.. ఐపీఎల్ విశ్వసనీయత కాపాడే క్రమంలో బీసీసీఐ ఎలాంటి నిర్ణయమైనా తీసుకోవచ్చు. భవిష్యత్‌లో ఏ ఫ్రాంచైజీ కూడా ఇలాంటి ఘటనలు పునరావృతం చేయకుండా ఒక ఏడాది పాటు బ్యాన్ చేసే అవకాశాలు కూడా ఉన్నాయి.





# నభా నటేష్

## నాజూకు పోజులు

19 ఏళ్ల వయసులోనే హీరోయిన్‌గా వెండితెరపై అడుగుపెట్టారు నభా నటేష్. అది కూడా కన్నడ సూపర్‌స్టార్, డాక్టర్ శివరాజ్ కుమార్ సరసన కావడం విశేషం. వజ్రకాయ సినిమాలో హీరోయిన్‌గా నటించగా అది బ్లాక్‌బస్టర్ హిట్ అయ్యింది. ఆ సినిమా తర్వాత కన్నడంలో అవకాశాలు క్యూకట్టాయి. 11 డిసెంబర్ 1995న కర్ణాటకలోని ఆధ్యాత్మిక పట్టణం శృంగేరీలో జన్మించారు నభా నటేష్. బీటెక్ చదివిన ఈ ముద్దుగుమ్మ తొలుత మోడలింగ్‌లో అడుగుపెట్టారు. భరత నాట్యం, వెస్ట్రన్ డ్యాన్స్‌లలో శిక్షణ తీసుకోవడంతో పాటు పలు ప్రదర్శనలు ఇచ్చారు నభా నటేష్. 2018లో సుధీర్ బాబు హీరోగా వచ్చిన నన్ను దోచుకుందువటే మూవీ ద్వారా తెలుగువారిని పలకరించారు.

సూర్య www.suryaa.com EVENING EDITION 4PM




## పోస్టాఫీస్ సూపర్ ప్లాన్..

# రూ.299తో రూ.10 లక్షల బీమా

ప్రస్తుతం ఆరోగ్య బీమాపై ఆవశ్యకత చాలా పెరిగింది. తమకు ఏదైనా జరిగితే.. కుటుంబానికి అండగా ఉండాలనే ఉద్దేశ్యంతో ఇన్సూరెన్స్ పాలసీలు తీసుకుంటున్నారు ప్రజలు. మరికొందరు పెద్ద మొత్తంలో డబ్బులు ఇచ్చే టర్మ్ ఇన్సూరెన్స్ వంటివి తీసుకుంటున్నారు. అయితే.. వాటి ప్రీమియం చాలా ఎక్కువగా ఉంటుంది. చాలా మంది దానిని భారం అని భావిస్తుంటారు. ఇలాంటి వారికోసమే పోస్టల్ విభాగం అతి తక్కువ ప్రీమియంతో సరికొత్త పాలసీని అమలు చేస్తోంది. ఆ పాలసీ గురించి ఇప్పుడు మనం తెలుసుకుందాం. డియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ సరికొత్త యాక్సిడెంటల్ ఇన్సూరెన్స్ పాలసీని తీసుకొచ్చింది. టాటా ఏఐజీతో కలిసి తపాలా శాఖ దీనిని అందిస్తోంది. ఇందులో ఏడాదికి రూ.299, రూ. 399 వంటి తక్కువ ప్రీమియంతో రూ.10 లక్షల బీమా పొందవచ్చు. ఈ పాలసీని.. 18 నుంచి 65 సంవత్సరాల మధ్య వయసు ఉన్న ఎవరైనా తీసుకోవచ్చు. ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంక్ ద్వారా మాత్రమే ఈ పాలసీకి సంబంధించిన ప్రీమియం చెల్లించాల్సి ఉంటుంది. ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంక్‌లో తప్పనిసరిగా అకౌంట్ ఉండాలి. అయితే రూ. 299, రూ. 399 అర్హతలు ఒకే విధంగా ఉన్న పొందే ప్రయోజనాలు వేర్వేరుగా ఉన్నాయి.

**రూ.399 పాలసీతో పొందే ప్రయోజనాలు..**

రూ.399 ప్రీమియం చెల్లిస్తూ ఈ పోస్టాఫీస్ బీమా పాలసీ తీసుకున్న వారికి ప్రమాదంలో మరణించినా.. శాశ్వత వైకల్యం ఏర్పడినా, పక్షవాతం వచ్చినా రూ.10 లక్షలు చెల్లిస్తారు. పాలసీ తీసుకున్న వ్యక్తికి ఏదైనా ప్రమాదం జరిగి వైద్యం కోసం ఆసుపత్రిలో చేరితే.. ఇన్ పేషెంట్ డిపార్ట్‌మెంట్ కింద ఆ వ్యక్తికి రూ.60,000 లేదా క్లెయిమ్ చేసిన మొత్తంలో ఏది తక్కువైతే అది ఇస్తారు. అలాగే ఔట్ పేషెంట్ డిపార్ట్మెంట్ విషయంలో రూ. 30,000 లేదా క్లెయిమ్ చేసిన మొత్తంలో ఏది తక్కువ అయితే అది పాలసీదారునికి చెల్లిస్తారు.

ఈ పాలసీలో విద్యా ప్రయోజనం కింద గరిష్ఠంగా ఇద్దరు పిల్లలకు ఫీజులో 10 శాతం లేదా రూ.1 లక్ష వరకు ఎంచుకోవచ్చు.

ఆసుపత్రిలో చికిత్స సమయంలో రోజుకు రూ. 1000 చొప్పన 10 రోజుల వరకు ఇస్తారు.

ఆ పాలసీ తీసుకున్న వ్యక్తికి కుటుంబ ప్రయోజనం కింద రవాణా ఖర్చుల కోసం రూ. 25,000 లేదా అసలులో ఏది తక్కువైతే అది చెల్లిస్తారు.

ఒకవేళ పాలసీదారు మరణిస్తే అంత్యక్రియల కోసం మరో రూ. 5,000 అందుతాయి.

రూ. 299 ప్రీమియం చెల్లించడం ద్వారా పొందే ప్రయోజనాలివే..

ప్రమాద రక్షణ పథకాన్ని 299 రూపాయల ప్రీమియంతోనూ తపాలా శాఖ అందిస్తోంది. దీనిని తీసుకున్న పాలసీదారు ఏడాదికి 299 రూపాయలు చెల్లించడంతో 10 లక్షల రూపాయల ప్రమాద బీమా పొందవచ్చు. రోడ్డు ప్రమాదంలో మరణం, వైకల్యం, పక్షవాతం, వైద్య ఖర్చులు వంటి రూ.399 ప్రీమియం ద్వారా అందే ప్రయోజనాలు అన్నీ అందుతాయి. కానీ పైన పేర్కొన్న అదనపు ప్రయోజనాలు పాలసీదారుడికి అందవు.

## పసిడి ప్రియులకు

# గుడ్ న్యూస్

బంగారం ధరలు తగ్గుతాయని చాలా మంది వెయిట్ చేస్తున్నారు. అయితే ఒక్కసారి పెరిగిన బంగారం ధరలు కొద్దో గొప్పో తగ్గుతాయి తప్పించి భారీగా తగ్గుదల బంగారం విషయంలో ఉండదని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. గత కొంత కాలంగా బంగారం ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. ఎన్నడూ లేనిది పది గ్రాముల బంగారం ధర లక్ష రూపాయలకు చేరుకోవడంతో ఇక బంగారం కొనుగోలు చేయలేమనే పరిస్థితి వచ్చింది. తర్వాత కొన్ని రోజుల పాటు లక్ష రూపాయల నుంచి దిగి వచ్చినప్పటికీ తిరిగి మళ్లీ ధరలు పుంజుకుని లక్ష రూపాయలకు అటు ఇటుగా ఉండటంతో పాటు వెండి ధరలు కూడా ప్రియంగా ఉండటంతో దీని ప్రభావం అమ్మకాలపై భారీగా పడిందనే అనుకోవాలి. సీజన్ ముగియడంతో... అయితే లక్ష రూపాయలకు చేరుకోకపోయినా అన్ని పన్నులు, తరుగు, ఇతర ఖర్చులతో కలిపి ప్రస్తుతం లక్ష రూపాయలు ధర పలుకుతున్నట్లయింది. అందుకే బంగారాన్ని కొనుగోలు చేయాలంటే అందరూ ఆలోచిస్తున్నారు. ప్రధానంగా పెళ్లిళ్ల సీజన్ కూడా దాదాపు ఎండ్ కావడంతో ఇక బంగారం కొనుగోలు చేసే ఆ కొద్ది మంది కూడా ఉండరన్న అభిప్రాయం వ్యాపారుల్లో వ్యక్తమవుతుంది. జ్యువలరీ దుకాణాలు ఎన్ని ఆఫర్లు ప్రకటించినప్పటికీ తులం బంగారం లేనిదే సరైన ఆభరణం రాకపోనుండటం కారణంగా బంగారానికి చాలా మంది దూరంగానే ఉంటున్నారు. వెండి ధరలు కూడా అంతే. ఇటీవల కాలంలో వెండి ధరలు భారీగా పెరగడంతో దానిని కొనుగోలు చేసే వారు కూడా కరువయ్యారు. స్వల్పంగా తగ్గినా... భారతీయ సంస్కృతిలో బంగారం కొనుగోలు చేసే వారి సంఖ్య ఎక్కువగా ఉంటుంది. అలాగే వెండిని కూడా సొంతం చేసుకోవడం శుభసూచకంగా భావించడం వల్ల విక్రయాలు జరుగుతుంటాయి. కానీ ధరలను చూసిన



తర్వాత వీటి జోలికి రావాలంటే భయపడిపోతున్నారు. అయితే ఈరోజు దేశంలో బంగారం ధరలు స్వల్పంగా తగ్గాయి. వెండి ధరల్లో కూడా కొంత తగ్గుదల కనిపించింది. పది గ్రాముల బంగారం ధరపై పది రూపాయలు తగ్గింది. కిలో వెండి ధరపై వంద రూపాయలు తగ్గింది. మధ్యాహ్నానికి ధరల్లో మార్పులు కనిపించవచ్చు. ఉదయం ఆరు గంటలకు హైదరాబాద్ బులియన్ మార్కెట్ లో నమోదయిన బంగారం, వెండి ధరలు ఇలా ఉన్నాయి. 22 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర 89,790 రూపాయలుగా ఉంది. 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర 97,960 రూపాయలుగా నమోదయింది. కిలో వెండి ధర 117,900 ట్రేడ్ అవుతుంది.

## బాలిలో వెకేషన్‌ని ఎంజాయ్ చేస్తున్న

# ప్రియా ప్రకాష్ వారియర్

ప్రముఖ యంగ్ మలయాళ నటి ప్రియా ప్రకాష్ వారియర్ తన అందంతో మరియు నటనతో అందరిని ఆకట్టుకుంటుంది. తాజాగా ఇప్పుడు ఈ బ్యూటీ బీచ్ లో దిగిన చిత్రాన్ని ఇంస్టాగ్రామ్ లో పోస్ట్ చేసింది. ప్రియా గత కొన్ని రోజులుగా ఇండోనేషియాలోని బాలిలో వెకేషన్ లో ఎంజాయ్ చేస్తుంది. వర్క్ ఫ్రంట్ లో చూస్తే, ప్రియా ప్రకాష్ వారియర్ ఇప్పటివరకు ఒక సంఘటనను కలిగి ఉంది. ఆమె రెండు ప్రధాన తమిళ సినిమాల్లో కీలక పాత్ర పోషించింది. అజిత్ యొక్క గుడ్ బ్యాడ్ అగ్లీ మరియు ధనుష్ యొక్క నీలవుకు ఎన్ మెల్ ఎన్నాడి కోబామ్ (తెలుగులో జబిలిమా నీకు అంత కోపామా). ప్రస్తుతం నటి రాబోయే బాలీవుడ్ ప్రాజెక్టులలో అర్జున్ రాంపల్ యొక్క 3 మంకీస్ మరియు లవ్ హ్యాకర్లలో పనిచేస్తోంది.



## ఆధార్ కార్డు 5 సంవత్సరాలు

# మాత్రమే చెల్లుతుంది

నవజాత శిశువుల నుండి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరికీ ఆధార్ కార్డు పొందడం చాలా ముఖ్యం.చేసుకోవడం చాలా ముఖ్యం. ఇది భారతీయ పౌరులకు గుర్తింపు కార్డుగా పనిచేస్తుంది. ఏది ఏమైనప్పటికీ, నేటి కాలంలో ఆధార్ కార్డు చాలా ముఖ్యమైన పత్రం. దేశంలోని దాదాపు ప్రతి పౌరుడి వద్ద ఆధార్ కార్డు ఉంటుంది. ఆధార్ కార్డు గుర్తింపు కార్డుగా పనిచేస్తుంది. దీనితో పాటు, భారతదేశంలో అనేక ప్రభుత్వ సౌకర్యాలు, పథకాలకు ఇది అవసరం. అటువంటి పరిస్థితిలో ఇంకా ఆధార్ కార్డు తీసుకోని వ్యక్తి చాలా అరుదు. కానీ సాధారణ ఆధార్ కార్డు కాకుండా, నీలి ఆధార్ కార్డు కూడా ఉందని మీకు తెలుసా..? దీనితో పాటు సాధారణ ఆధార్ కార్డుతో పాటు నీలి ఆధార్ కార్డును పొందడం కూడా అవసరం.దేశంలో 5 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలకు నీలి ఆధార్ కార్డులు జారీ చేస్తారు. కార్డును బాల్ ఆధార్ అని కూడా పిలుస్తారు. నీలి ఆధార్ కార్డును తయారు చేయడానికి బయోమెట్రిక్స్ అవసరం లేదు. ఈ బాల్ ఆధార్ కార్డులను బిడ్డ పుట్టిన సమయంలో జనన ధృవీకరణ పత్రం, తల్లిదండ్రుల ఆధార్ కార్డు ద్వారా తయారు చేస్తారు




## మరో సీనియర్ ప్లేయర్‌కు ఊహించని షాకివ్వనున్న గంభీర్

ప్రతిష్టాత్మక ఇంగ్లండ్ పర్యటనకు సమయం ఆసన్నమవుతున్న వేళ, టీమిండియా కూర్పుపై ఆసక్తికరమైన చర్చ మొదలైంది. ముఖ్యంగా, సీనియర్ ఆల్-రౌండర్ రవీంద్ర జడేజా లభ్యత, అతని స్థానంపై పలు ఊహాగానాలు వెలువడుతున్నాయి. జడేజా పూర్తి ఫిట్‌నెస్‌తో ఉన్నప్పటికీ, ఇంగ్లండ్ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, జట్టు యాజమాన్యం ప్రత్యామ్నాయాలపై దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో, హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ తన ఫేవరెట్ ఆల్-రౌండర్ వాషింగ్టన్ సుందర్‌కు తొలి టెస్టులో అవకాశం ఇవ్వవచ్చని గట్టిగా ప్రచారం జరుగుతోంది.రవీంద్ర జడేజా భారత జట్టుకు ఎన్నో ఏళ్లుగా కీలక ఆటగాడిగా సేవలందిస్తున్నాడు. ముఖ్యంగా భారత ఉపఖండంలో అతని స్పిన్ బౌలింగ్, బ్యాటింగ్, ఫీల్డింగ్ జట్టుకు తిరుగులేని బలం. అయితే, ఇంగ్లండ్, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా వంటి విదేశీ గడ్డలపై (సేనా దేశాలు) బౌలర్‌గా జడేజా ప్రదర్శన ఆశించిన స్థాయిలో లేదు. గత ఐదేళ్లలో విదేశాల్లో ఆడిన 13 టెస్టుల్లో జడేజా సగటు 37.22గా ఉంది. ఇది అతని మొత్తం బౌలింగ్ సగటు (24.14)తో పోలిస్తే చాలా ఎక్కువ. అతని బ్యాటింగ్ మెరుగైనప్పటికీ, ప్రధాన స్పిన్నర్‌గా జట్టుకు అవసరమైన వికెట్లను అందించడంలో కొంత వెనుకబడి ఉన్నాడనే వాదనలు వినిపిస్తున్నాయి. ఈ గణాంకాల నేపథ్యంలో, ఇంగ్లండ్‌లోని పేస్‌కు అనుకూలించే పిచ్‌లపై తుది జట్టులో అతని స్థానంపై పునరాలోచనలో పడినట్లు సమాచారం.

